క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన కాంట్రాక్ట్ అధ్యాపకులు

నల్లగొండ : తమ సర్వీసును క్రమబద్ధీకరించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంట్రాక్టు అధ్యాపకులు సోమవారం నల్లగొండలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటాద్రి కొండల్, మాలే వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, అద్దంకి మురళి, ఖాదర్, నగేష్, అశోక్, రువ్వ రవి, క్రాంతి, శ్వేత, దేవమణి, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాంపల్లి : మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టేకులపల్లి లింగస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు లింగస్వామిని రైతుబంధు మండల కన్వీనర్ ఎడుదొడ్ల రవీందర్‌రెడ్డి సోమవారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

హ్యాండ్ బాల్ శిక్షణ ప్రారంభం

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని పాఠశాల హెచ్‌ఎం లగిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఉస్మాన్, వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, సందీప్ పాల్గొన్నారు.

నేడు కుటుంబ సంక్షేమ నిధి ప్రారంభం

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని పోలీస్ ఆడిటోరియంలో మంగళవారం యూటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాచూరి రాంరెడ్డి స్మారకోపన్యాసం, అదేవిధంగా కుటుంబ సంక్షేమ నిధిని ప్రారంభించనున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సైదులు, పెరుమాళ్ల వెంకటేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, బాల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, కే.జంగయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు.


పీఆర్‌పీఎస్ కార్యాలయం ప్రారంభం

చిట్యాల : పీఆర్‌పీఎస్ కార్యాలయాన్ని సోమవారం చిట్యాలలో కార్మిక సంఘం నాయకుడు మోటె కృష్ణయ్య ప్రారంభించారు. వెంకటస్వామి రాపోలు రంగయ్య, పల్లగోర్ల వీరయ్య, వరికల్ సైదులు, గద్దపాటి రామలింగయ్య, షేక్ షరీఫుద్దీన్, మాగి మహేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ రూరల్ : నల్లగొండలోని ఎస్‌పీటీ మార్కెట్ మర్చంట్ కమిటీ, ట్రస్టు కమిటీని సోమవారం ఎస్‌పీటీ మార్కెట్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా సిలివేరు చంద్రయ్య, ముఖ్య సలహాదారుగా రాపోలు శ్రీనివాస్, అధ్యక్షుడిగా వీరాంజనేయులు, ఉపాధ్యక్షులుగా మిర్యాల సత్యనారాయణ, గంజి వెంకటేశం, కార్యదర్శిగా సంగెం విష్ణు, సహాయ కార్యదర్శి సంగిశెట్టి నర్సింహ, కోశాధికారిగా శ్రీనివాస్‌లు, కార్యవర్గ సభ్యులుగా గంజి హన్మంతు, రాపోలు వెంకటేశ్వర్లు, పెద్ది ధర్మభిక్షం, పుణ కృష్ణ, వెంకటేశ్వర్లు, నరేష్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ట్రస్టు వ్యవస్థాపకులు, చైర్మన్‌గా సిలివేరు చంద్రయ్య, అధ్యక్షుడిగా మిరియాల సోమయ్య, శాశ్వత సభ్యులుగా రాపోలు ధర్మయ్య, జెల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా రాపోలు శ్రీనివాస్, మిర్యాల పర్వతాలు, కార్యదర్శిగా మిరియాల రంగయ్య, సహాయ కార్యదర్శిగా గణేశ్, కార్యవర్గ సభ్యులుగా ఏలే వెంకటేశం, రుద్ర వెంకటేశం, కర్నాటి యాదగిరిలను ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరి కాల పరిమితి 3 ఏళ్లు ఉంటుందని ట్రస్టు చైర్మన్ సిలివేరు చంద్రయ్య తెలిపారు.

వృద్ధాశ్రమానికి చేయూత



పండ్లు అందజేస్తున్న రేకల భద్రాద్రి

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని శాంతి మహిళా మండలి వృద్ధాశ్రమంలో అన్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం చేశారు. అన్నమ్మ 69వ జయంతి సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రైస్తవుల సంఘం చైర్మన్ రేకల భద్రాద్రి ఆశ్రమానికి నెలకు సరిపడా సరుకులతోపాటు వృద్ధులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శైలజ, సునీల్, పాస్టర్ కట్ట మోజెస్, రూతు, ఆశ్రమ నిర్వాహకురాలు పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా పూల వెంకటయ్య

నాంపల్లి : బీజేపీ మండల అధ్యక్షుడిగా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన పూల వెంకటయ్య నియామకమయ్యారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి సోమవారం వెంకటయ్యకు నియామక పత్రం అందజేశారు.

వాడవాడలా మేడే వేడుకలు

కార్మిక దినోత్సవం మే డేను నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో సోమవారం వాడవాడలా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాల, అనుబంధ సంఘాల, వివిధ పార్టీల నాయకులు కార్మిక జెండాలు ఎగురవేశారు. పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



జెండా ఎగురవేస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నకిరేకల్‌లో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నల్లగొండలో జెండా ఎగురవేస్తున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నల్లగొండలో జెండా ఎగురవేస్తున్న పల్లా దేవేందర్‌రెడ్డి



తిప్పర్తిలో జెండా ఎగురవేస్తున్న బీఆర్‌టీయూ నాయకులు



నార్కట్‌పల్లి : జెండా ఎగురవేస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె



శాలిగౌరారంలో సీపీఎం కార్యాలయం వద్ద ..



చిట్యాల : ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు



నకిరేకల్‌లో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



కట్టంగూర్ : జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ తరాల బలరాములు



కనగల్ : బోయినపల్లిలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు



చండూరు : సీపీఐ ఆధ్వర్యంలో..



నాంపల్లిలో..



మర్రిగూడ : రాంరెడ్డిపల్లిలో..

పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా

నకిరేకల్ : దళిత బంధు పంపిణీ విషయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై ఓ టీవీ ఛానల్‌లో ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తూ మండలంలోని నడిగూడెం, వల్లభాపురం గ్రామానికి చెందిన 21 మంది దళిత బంధు లబ్ధిదారులు సోమవారం నకిరేకల్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. దళిత బంధు పంపిణీ సమయంలో తాము ఎవ్వరికీ డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. టీవీ ఛానల్ వారు ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. ఆ ఛానల్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని ఎస్ఐ గోపికృష్ణకు ఫిర్యాదు చేశారు.

శ్రీ కేదారేశ్వరస్వామి ఆలయ ఉత్సవాలు ప్రారంభం



విద్యుత్ దీపాల అలంకరణలో ఆలయం

మునుగోడు : మండలంలోని కోతులారం గ్రామంలో పునర్నిర్మించిన శ్రీ కేదారేశ్వరస్వామి ఆలయ ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. 300 ఏళ్ల క్రితం నిర్మించిన ఆ ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అదే గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు ఆ గ్రామ ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని రాష్ట్ర దేవాదాయశాఖ అందించిన రూ. 40 లక్షలతోపాటు రూ. 50 లక్షలు విరాళాలు సేకరించి పునర్నిర్మాణం చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్చరణతో 2వ తేదీన దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపణ, 3న ధ్వంజ స్తంభ ప్రతిష్ఠాపణ చేయనున్నారు. ఈ ఉత్సవాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులను ఆహ్వానించారు. ఆ నేతలు మంగళ, బుధవారాల్లో హాజరై పూజలో పాల్గొంటారని ఆలయ కమిటీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

సుభాష్‌కు సన్మానం

మర్రిగూడ : ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్‌కు ఇటీవల డాక్టరేట్ వచ్చిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో జర్నలిస్టులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మహేశ్వరం సతీష్, వడ్డె రమేష్, గొట్టిముక్కల ప్రకాశ్, గునగంటి యాదయ్యగౌడ్, కొంపల్లి నాగరాజు, ఈద రాములు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

కట్టంగూర్ : రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బెల్లి సింహాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో మండలంలోని రేషన్ డీలర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ డీలర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, వేబ్రిడ్జి ప్రకారం బియ్యం సరఫరా చేయాలని కోరారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొండ నర్సింహ, డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదగోని వెంకన్న, సీహెచ్ శంకర్, బద్దం రాములు, దేవమ్మ, శైలజ, సరిత, సుగుణమ్మ, యాదగిరి, అంజమ్మ, రాంమూర్తి, శేఖర్, పుష్పాంజలి, నరేందర్ పాల్గొన్నారు.

మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని ధర్నా

నల్లగొండ : మండలంలోని నర్సింగ్‌బట్ల గ్రామంలో శ్రీ గాయత్రి మైనింగ్ బ్లాక్ గ్రానైట్ కంపెనీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సింగ్‌బట్ల, కూతురుగూడెం, నారబోయినగూడెం, గూడపూర్ గ్రామాలకు చెందిన రైతులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్‌బట్ల, చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలకు సరైన సమాచారం ఇవ్వకుండా మైనింగ్ కంపెనీకి అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని ఆరోపించారు. పోలీసు పహారా నడుమ ప్రజలను బెదిరించి వారికి అనుకూలంగా ఉన్నవారి నుంచి అభిప్రాయాలు తీసుకున్నారని ధ్వజమెత్తారు. రెవెన్యూ అధికారులు కూడా కుమ్మక్కై గ్రానైట్ కంపెనీకి అనుకూలంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఈ కంపెనీ బ్లాస్టింగ్ వల్ల ఈ మైనింగ్ కంపెనీ ఏర్పాటు వల్ల నర్సింగ్‌బట్లతోపాటు కూతురుగూడెం, నారబోయినగూడెం, గూడపూర్ గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ కంపెనీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని.. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంపీటీసీ జాకిర తాజుద్దీన్, ముక్కమాల యాదయ్య, మాదగోని సత్తయ్య, చామకూరి మహేష్, నారబోయిన నరసింహ, కాసాని లింగస్వామి, ముక్కమాల శేఖర్, తిరుమల సత్యనారాయణ, రాము, ప్రవీణ్, చామకూరి అశోక్, ఓర్సు శంకర్, నవీన్ పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

నకిరేకల్ : వాతావరణ పరిస్థితులు అనుకులంగా లేనందున ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్ఓ) సూచించారు. నకిరేకల్ మండలం మంగళపల్లి, చీమలగడ్డలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించారు. తడిసిన ధాన్యం రాశులను పరిశీలించారు. రైతులు, అధికారులతో మాట్లాడారు. కేంద్రానికి తెచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మహిందర్‌రెడ్డి, ఏపీఓ ప్రభాకర్, డీటీ సీఎస్ జావిద్, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ ఉన్నారు.

కొనసాగుతున్న కార్యదర్శుల సమ్మె



తిప్పర్తిలో సమ్మె చేస్తున్న జూనియర్ కార్యదర్శులు

రామగిరి(నల్లగొండ) : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలో నాలుగో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అండ్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు మహేష్, హరిచంద్ర, యల్లయ్య, గౌతమ్, వెంకటేశ్, ప్రసన్న, ప్రియాంక, సుమలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కనగల్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు.

నాంపల్లి : తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సోమవారం కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము భిక్షం, తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొరె సాయిరాం, పానగంటి వెంకటయ్య, కొన్‌రెడ్డి వెంకటయ్య, మట్టిపల్లి యాదయ్య, గడ్డం శ్రీను, గాదెపాక వేలాద్రి, రామస్వామి, కార్యదర్శులు బాబా, సయ్యద్, అంజయ్‌కుమార్, సంధ్య, నజీరా, ఉత్తమ్, కిరణ్, సుధాకర్ పాల్గొన్నారు.

సర్పంచ్‌ల మద్దతు

చిట్యాల : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. కార్యదర్శుల సమ్మెకు మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మద్దతు తెలిపారు. సమ్మె శిబిరాన్ని సీపీఎం, సీఐటీయూ నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సామిడి మోహన్‌రెడ్డి, కంచర్ల సునితవెంకట్‌రెడ్డి, బుర్రి రవీందర్‌రెడ్డి, దేశబోయిన మల్లమ్మపాపయ్య, అద్దెల నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ మెట్టు పరమేష్, వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూపనర్సింహ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు నార్కట్‌పల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఎ.నరేష్, వెంకన్న, గీతాంజలి, రాంబాబు, శ్యామూల్, ఆంజనేయులు, సుమలత, స్వరూప, మమత తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో జేపీఎస్‌ల నిరసన

మర్రిగూడ : మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షాకీర్, లక్ష్మీ, నాగమణి, పద్మ, శిరీష, పార్వతి, గీత, రాకేష్, వెంకన్న, లింగస్వామి, ప్రణీత, మల్లేష్ పాల్గొన్నారు.

కేతేపల్లి : మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం నాలుగో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జేపీఎస్‌లు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో జేపీఎస్‌ల సంఘం మండల కోఆర్డినేటర్లు మధు, కృష్ణయ్య, పరమేష్, ప్రవీణ్, హరీశ్, సైదులు, సంతోష్, రాంప్రసాద్, విజయ, దివ్య, రాధిక, నాగమణి, నాగార్జున పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కనగల్ : మండల పరిధిలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో చదివిన 1998–99 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు దర్వేశిపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. నాడు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టి కొండల్, జానారెడ్డి, శ్రీనివాస్, చిత్రం సైదులు, కోటేశ్, ప్రభాకర్‌రెడ్డి, యాదగిరి, వెంకన్న, రామయ్య, రాంరెడ్డి, పురుషోత్తంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యాదయ్య, దేవిరెడ్డి పద్మ, షబానా, భాగ్యమ్మ, లలిత, శోభ, గోవర్ధన్‌రెడ్డి, అశ్రఫ్ హేస్సేన్ పాల్గొన్నారు.

బొబ్బర పంట పరిశీలన

శాలిగౌరారం : మండలంలోని పెర్కకొండారం గ్రామంలో రైతులు సాగు చేసిన బొబ్బర పంటను సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పరిశీలించారు. పంటకాలం 100 రోజులు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు పంటలో పూత, కాత లేదు. దీంతో రైతులు మండల వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.శ్రీధర్, డాక్టర్ కె.చంద్రశేఖర్, డాక్టర్ ఏ.రాములమ్మ, డాక్టర్ పల్లవిల బృందం గ్రామంలో బొబ్బర పంటను పరిశీలించారు. ల్యాబ్‌లో పరీక్షించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి సౌమ్యశృతి, ఏఈఓ రమ్య, రైతులు ఉన్నారు.

అకాల వర్షం.. రైతులకు తీవ్ర నష్టం

నల్లగొండ రూరల్ : అకాల వర్షానికి నల్లగొండ మండలంలోని ధాధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు మందగించడంతో ధాన్యం కుప్పలు పేరుకుపోతున్నాయి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి చిన్నసూరారం, నర్సింగ్‌బట్ల, కొత్తపల్లి, దండెంపల్లి, రెడ్డి కాలనీ, ముశంపల్లి గ్రామాల్లో తూకం వేసిన 3 వేల బస్తాల ధాన్యం తడిసింది. దీంతోపాటు లారీల సమస్య వేధిస్తోంది. ఒక సెంటర్‌కు 2,3 లారీలను కేటాయిస్తున్నారు. దీంతో రెండు రోజులకు ఒక లారీ సెంటర్‌కు రావడంతో తూకం ఎగుమతిలో జాప్యం జరుగుతోంది. కొన్ని కేంద్రాల్లో తూకంలో మోసాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత ఎంతమేరకు తాలు ఉందో నిర్ధారణ చేసి తూకం వేయాల్సి ఉంది. 5శాతం లోపు తేలు ఉంటే ధాన్యం కొనుగోలు చేయాలి. తూకం వేసిన తర్వాత రైతుకు ఎలాంటి సంబంధం ఉండదు. కొన్ని సెంటర్ల నిర్వాహకులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తాలు విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

నకిరేకల్ మండలంలో..

నకిరేకల్ : ఈదురు గాలులతో ఆదివారం అర్ధరాత్రి తరువాత కురిసిన వర్షానికి పండ్ల తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నకిరేకల్ మండలంలోని నెల్లిబండ, కడపర్తి, చందంపల్లి, గొల్లగూడెం, అడవిబొల్లారం గ్రామాల్లో నిమ్మ, మామిడి, తోటలకు నష్టం వాటిల్లింది. చెట్ల మీద ఉన్న పిందెలు, కాయలు, పండ్లు రాలిపోయాయి. దాదాపు 200 మంది నిమ్మ, మామిడి రైతులకు చెందిన సుమారు 400 ఎకరాల్లో నష్టం వాటిల్లింది. సోమవారం హార్టికల్చర్ నియోజకవర్గ అధికారి రావుల విద్యాసాగర్ ఆయా గ్రామాల్లో నిమ్మ తోటలను పరిశీలించి నష్టం అంచనా వేశారు. మంగళపల్లి, నోముల, నెల్లిబండ, చందంపల్లి, తాటికల్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసిపోయింది. నకిరేకల్ మార్కెట్‌లో ధాన్యం రాశులు తడిసి ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. ఆయా గ్రామాల్లో ఐకేపీ కేంద్రాల్లో 3 వేల క్వింటాళ్ల ధాన్యం, పీఏసీఎస్ కేంద్రాల్లో 2 వేల క్వింటాళ్ల ధాన్యం తడిసినట్లు అధికారులు గుర్తించారు.

చండూరు, గట్టుప్పల మండలాల్లో..

చండూరు : గట్టుప్పల, చండూరు మండలాల పరిధిలో ఆదివారం రాత్రి భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో జనం అతలాకుతలమయ్యారు. చండూరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రంలో 40 బస్తాలకు పైగా ధాన్యం తడిసిపోయింది. తహసీల్దారు అర్చనారెడ్డి నష్టం నివేదికను జిల్లా అధికారులకు పంపారు. గట్టుప్పల మండల పరిధిలో పలు గ్రామాల్లో రెండు ఇళ్ల పైరేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. నామాపురం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దారు వెంకటేశ్వర్లు పరిశీలించారు.



నకిరేకల్ : నోముల గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు




నకిరేకల్ : మంగళపల్లి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

కనగల్ : మండల పరిధిలోని తేలకంటిగూడెం, తిమ్మన్నగూడెం గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఐకేపీ కేంద్రాల్లో కాంటా వేసి ఉన్న బస్తాలు స్వల్పంగా తడిశాయి. ఈ రెండు ఐకేపీ కేంద్రాలను సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. తడిసిన ధాన్యం బస్తాలను వెంటనే సంబంధిత మిల్లులకు ఎగుమతి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేలకంటిగూడెం ఐకేపీ కేంద్రంలో 1500 బస్తాలు, తిమ్మన్నగూడెం ఐకేపీ కేంద్రంలో 700 బస్తాల ధాన్యం తడిచినట్లు తెలిపారు. కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు ఎగుమతి చేయాలని నిర్వాహకులకు సూచించారు.


కొనుగోలు కేంద్రాల పరిశీలన

నకిరేకల్ : ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ ఆరోపించారు. నోముల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సామ మల్లమ్మ తదితరులు ఉన్నారు.

మునుగోడు : అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోకుండా కేంద్రాల్లో ఉన్న ధాన్యం వెంటనే తూకం వేసి కొనుగోళ్లను వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎం.కృష్ణారెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని సింగారం, కచ్చలాపురం, ఊకొండి, పలివెల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్, ఆర్.ఐ దుర్గామల్లేశ్వరి, కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.



చండూరు మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం



మునుగోడు : సింగారంలో ధాన్యం రాశులను పరిశీలిస్తున్న తహసీల్దార్